క్లుప్తంగా

సీఐగా రాంబాబు బాధ్యతల స్వీకరణ



పొదలకూరు: పొదలకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆర్.రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు నుంచి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సంగమేశ్వరరావు వెంకటగిరికి బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే.

రైల్వే స్టేషన్ బోర్డు సభ్యుల నియామకం



నియామకపత్రాలు అందజేస్తున్న శ్రీనివాసులురెడ్డి

మనుబోలు: మనుబోలు రైల్వే స్టేషన్ బోర్డు సభ్యులను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు నియమించినట్లు బీజేపీ మండలాధ్యక్షుడు ఓడూరు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం మనుబోలు రైల్వే స్టేషన్ కార్యాలయంలో నియామకపత్రాలను అందజేశారు. అక్కంపేట గ్రామానికి చెందిన పెనుమల్లి వెంకటకృష్ణారెడ్డి, కాగితాలపూరు గ్రామానికి చెందిన బోలా శ్రీనివాసులు, మడమనూరు గ్రామానికి చెందిన బిరదవోలు అజయ్‌కుమార్‌రెడ్డిని సభ్యులుగా నియమితులయ్యారు.

క్రీడల్లోనూ రాణించాలి



క్రీడా పరికరాలు అందజేస్తున్న దృశ్యం

వెంకటాచలం: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కెనరా బ్యాంకు మేనేజర్ విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఇడిమేపల్లి ప్రభుత్వ పాఠశాలకు సర్వేపల్లి కెనరా బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో రూ.20 వేలు విలువ చేసే క్రీడా వస్తువులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ కార్యాలయ ఉద్యోగి నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం



ముత్తుకూరు: స్థానిక భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల వైద్యాధికారులు డాక్టర్ చైతన్య, డాక్టర్ హర్షిత విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూపీ స్కూల్ హెచ్‌ఎం లక్ష్మీశ్వరి, ప్రత్యేక ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీడీఓగా నరసింహారావు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బుచ్చిరెడ్డిపాళెం మండల ఎంపీడీఓగా నరసింహారావు బుధవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధికి తన కృషి చేస్తానని తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని చెల్లాయపాళెం గ్రామం పెద్దకాలువ వద్ద బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. దానిని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేంద్ర తెలిపారు.

వీఎస్‌యూ అథ్లెటిక్స్ చాంపియన్‌గా 'డీకేడబ్ల్యూ'

నెల్లూరు(టౌన్): విక్రమ సింహపురి యూనివర్సిటీ స్థాయిలో కావలిలోని జవహర్ భారతి కళాశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను డీకేడబ్ల్యూ విద్యార్థులు దక్కించుకున్నారు. నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను బుధవారం అభినందించిన అనంతరం ప్రిన్సిపల్ గిరి మాట్లాడారు. 100, 200 మీటర్ల పరుగు, జావెలిన్‌త్రో, హైజంప్‌లో విద్యార్థి సుప్రియ ప్రథమ స్థానంలో నిలిచి ఏడు పతకాలను సాధించిందని చెప్పారు. డిస్కస్ త్రో, ట్రిపుల్ జంప్‌లో శ్రావణి ప్రథమ స్థానం.. అదే విధంగా 100, 400 మీటర్ల పరుగు, జావెలిన్ త్రోలో ద్వితీయ స్థానాన్ని సాధించిందన్నారు. 1,600 మీటర్ల పరుగులో రోస్లిన్ ప్రథమ.. లాంగ్ జంప్, హైజంప్‌లో ద్వితీయ.. ట్రిపుల్ జంప్‌లో తృతీయ స్థానాన్ని హరిప్రియ సాధించిందన్నారు. పీడీ విజయకళ, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు రాజశేఖర్, ఉమామహేశ్వరి, దివ్య, తమన్నా, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు అండగా ప్రభుత్వం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మహిళకు నగదు, నిత్యావసర సరుకులను అందజేస్తున్న మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు: తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని, వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కోడూరు పంచాయతీ కొత్తపట్టపుపాళెంలో బుధవారం అయ్యప్ప స్వామి భక్తుల భజన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం తుఫాన్ బాధితులకు పరిహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలు, ఆక్వా సాగుకు సంబంధించి నష్టాన్ని పూర్తి స్థాయిలో లెక్కించే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభినట్లు చెప్పారు. భారీ వర్షాలతో ఇబ్బందులు పడిన గిరిజనులతోపాటు తీర ప్రాంతంలోని మత్స్యకారులకు రూ.2,500 చొప్పున నగదు, 25 కేజీల బియ్యం, కేజీ నూనె, కేజీ కంది పప్పు, కేజీ ఉల్లిపాయలు తదితరాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో దాదాపు 16 వేల కుటుంబాలకు పరిహారం అందించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబానికి పరిహారం అందలేదనే మాట రాకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం పాడి రైతులకు ఉచిత దాణాను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, తోటపల్లిగూడూరు సొసైటీ చైర్మన్ కావల్‌రెడ్డి హరిశ్చంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చెరుకూరు శ్రీనివాసులునాయుడు, నాయకులు కావల్‌రెడ్డి రవీంద్రరెడ్డి, కావల్‌రెడ్డి రంగారెడ్డి, కావల్‌రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాచిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆగాల శ్రీనివాసులురెడ్డి, మారంరెడ్డి బుజ్జిరెడ్డి, పామంజి దుర్గా, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 కోట్లతో ప్రధాన రహదారి అభివృద్ధి



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

కోవూరు: మండలంలోని పోతిరెడ్డిపాళెంలో జాతీయ రహదారి నుంచి ఊరిలోకి వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి బుధవారం గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి ఆధ్వర్యంలో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ రహదారి నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ ఎస్.సుబ్బారెడ్డి, జొన్నవాడ దేవస్థానం పాలకమండలి సభ్యురాలు సుప్రజ, మండల సేవాదళ్ కన్వీనర్ మల్లికార్జున, 7 హైటెక్ ఫార్మా అధినేత రమణారెడ్డి, నాయకులు శ్రీనివాసులురెడ్డి, జానా గౌడ్, అల్లం రాజా, మురళి, జి.సుజని, భవాని, దొడ్డంరెడ్డి సుజిత్ రెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత



మనుబోలు: క్యూలో ఉన్న బాధితులు



పొదలకూరు: సరుకులు అందజేస్తున్న దృశ్యం

మనుబోలు: తుఫాన్ బాధితులైన ఎస్టీలకు బుధవారం మనుబోలు మండల కేంద్రంలో అధికారులు నిత్యావసరాలను పంపిణీ చేశారు. వీఆర్వో నాగార్జునరెడ్డి ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ పామాయిల్, కేజీ కందిపప్పు, కేజీ ఉల్లిపాయలు, కేజీ వెల్లుల్లి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, చిట్టమూరు అజయ్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, అనమాల ప్రభాకర్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, గుంజి రమేష్, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, కంచి మణి, వలంటీర్లు గిరి, మజుందర్ తదితరులు పాల్గొన్నారు.

- పొదలకూరు: తుఫాన్ కారణంగా నష్టపోయిన పట్టణంలోని బాధితులకు బుధవారం ప్రభుత్వ సాయాన్ని ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి అందజేశారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి వీధికి వెళ్లి బాధితులను గుర్తించి ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఒక పామాయిల్ ప్యాకెట్, కిలో కందిపప్పు తదితరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వో ఉషా లావణ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్‌కే అంజాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో 'ఆడుదాం ఆంధ్రా'



మనుబోలు: క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆర్డీఓ మలోల, సర్వేపల్లి నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వారు వేర్వేరుగా మనుబోలు, బద్దెవోలు గ్రామాల్లో క్రీడా మైదానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడోత్సవాల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని సూచించారు. పోటీలు జరిగే సమయంలో నిర్వాహకులకు, క్రీడాకారులకు వసతులు కల్పించాలన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి పోటీలు మొదలవుతాయని తెలిపారు. వారి వెంట ఎంపీడీఓ ప్రసాద్, ఎంఈఓ శేషాద్రి వాసు, పీడీ సరిత తదితరులున్నారు.

- కోవూరు: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలపై బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీహరి మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలకు సంబంధించి 9 మైదానాలను ఎంపిక చేశామన్నారు. సచివాలయాలకు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ చేతుల మీదుగా క్రీడా కిట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రహీం, ఎంఈఓ-2 వై.చెంచలక్ష్మమ్మ, పాటూరు పీడీ బి.వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీ వరి విత్తనాల పంపిణీ



కొడవలూరులో విత్తనాల అందజేత



విడవలూరు మండలంలో..

కొడవలూరు: తుఫాన్ కారణంగా నారుమడులు దెబ్బతిన్న రైతులకు 80 శాతం రాయితీపై వరి విత్తనాలను మండలంలోని దామేగుంట ఆర్బీకేలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ లక్ష్మి మాట్లాడుతూ బాధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఏఏలు బి.లిఖిత, కె.విష్ణుప్రియ, ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

- విడవలూరు: తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు కేఎన్‌ఎం 1638 రకం వరి విత్తనాలను 80 శాతం సబ్సిడీపై బుధవారం మండలంలోని అన్నారెడ్డిపాళెం గ్రామం ఆర్బీకేలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.వెంకటకృష్ణయ్య, ఆ శాఖ సహాయకులు కామాక్షి, ఎంపీటీసీ మోహన్ పాల్గొన్నారు.

పల్లెల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



పనులు చేస్తున్న సిబ్బంది

కొడవలూరు: మండలంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వంద శాతం పూర్తి చేసినట్లు ఏఈ ఎం.రాములు బుధవారం తెలిపారు. తుఫాన్ కారణంగా 40 ఎల్టీ లైన్‌కు చెందిన స్తంభాలు, 11 కేవీ స్తంభాలు 30, 33 కేవీ స్తంభాలు నాలుగు పడిపోగా, నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయన్నారు. ప్రత్యామ్నాయ లైన్ల ద్వారా రెండు రోజుల్లోనే నివాసాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడం జరిగిందన్నారు. ఒకటి, రెండు గ్రామాల్లో మినహా మిగిలిన అన్ని గ్రామాల్లో నీటి పథకాలు, వీధి దీపాలకు రెండు రోజుల్లోనే సరఫరా ఇచ్చామన్నారు. మిగిలిన చోట్ల కూడా బుధవారంతో పనులు పూర్తి చేసి వంద శాతం గ్రామాలకు పరిపూర్ణంగా సరఫరా ఇచ్చినట్లు తెలిపారు.

నేడు మంత్రి కాకాణి రాక

పొదలకూరు: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం ఉదయం 11 గంటలకు మండలంలోని సూరాయపాళెం గ్రామానికి విచ్చేస్తారని ఎంపీడీఓ నగేష్ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులకు జగనన్న లేఅవుట్లో ఇంటి స్థలాలను మంత్రి అందజేస్తారన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

మనుబోలు: ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు కోరారు. బుధవారం వారు ఎంపీడీఓ ప్రసాద్‌కు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పని దినాల లక్ష్యాలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణయ్య, హరేంద్రగౌడ్, సుధాకర్, వెంకటేశ్వర్లు, విజయ్ రత్నం పాల్గొన్నారు.

- విడవలూరు: మండలంలోని గ్రామీణ ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావుకు స్థానిక కార్యాలయంలో పలు డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్‌కే ఖాదర్‌బాషా, పి.వెంకటేశ్వర్లు, సీహెచ్.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కుడితిపల్లిలో రీ సర్వే

మనుబోలు: మండలంలోని కుడితిపల్లి భూముల గ్రామంలో రీ సర్వే ముమ్మరంగా జరుగుతోంది. బుధవారం వీఆర్వో భగవాన్, విలేజ్ సర్వేయర్లు రాజా, అజయ్, వంశీ, వెంకమ్మ సర్వేలో పాల్గొన్నారు. ఈ గ్రామం దశాబ్దాలుగా ఇనాం విలేజ్‌గా ఉంది. దీంతో భూములను సాగు చేసుకుంటున్న పేదలకు వాటిపై ఎటువంటి హక్కుల్లేక నిస్సహాయంగా ఉండిపోయారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చొరవతో ప్రభుత్వం కుడితిపల్లిని అసైన్మెంట్ విలేజ్‌గా మార్పు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రామంలో మూడు రోజులుగా రీ సర్వే చేస్తున్నారు. ఈ ప్రక్రియను ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

మనుబోలు: మండలంలోని కాగితాలపూరు, ఎల్ఎన్‌పురం గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ సమగ్రాభివృద్ధికి పాటుపడతామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్, సీడీపీఓ విజయలక్ష్మి, ఏపీజీబీ జిల్లా కో-ఆర్డినేటర్ గురుస్వామి, కార్యదర్శి విమల తదితరులు పాల్గొన్నారు.

కవితల పోటీలు



మాట్లాడుతున్న నిర్వాహకులు

ఇందుకూరుపేట: సముద్రం అంశంపై కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు కవి, పోట్లూరు సాహిత్య వేదిక జాయింట్ సెక్రటరీ పేరిశెట్ల శివకుమార్ తెలిపారు. మండలంలోని మైపాడులో బుధవారం ఆయన వేదిక అధ్యక్షుడు పోట్లూరు సుబ్రహ్మణ్యంతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుబ్రహ్మణ్యం రచించిన సముద్రపు తీర కథల పుస్తకం వచ్చే ఏడాది జనవరి ఏడో తేదీన మైపాడులో ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కవితల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 15 నుంచి 20 లైన్లలోపు కవిత ఉండాలన్నారు. పేరిశెట్ల శివకుమార్, మైపాడు గ్రామం, ఇందుకూరుపేట మండలం, నెల్లూరు జిల్లా - 524313 చిరునామాకు పోస్ట్ ద్వారా కవితను పంపాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షురాలు సుభద్రాదేవి, కార్యదర్శి వినుకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వెంకటాచలం: పథకాలను వివరిస్తున్న నేతలు



టీపీగూడూరు: కరపత్రాలను ప్రదర్శిస్తున్న నాయకులు



పొదలకూరు: సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన నాయకులు

వెంకటాచలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య అన్నారు. మండలంలోని తిక్కవరప్పాడు గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, చంద్రబాబు తన పాలనలో చేసిన మోసాలను వివరించారు. అనంతరం వెంకటశేషయ్య మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఆ పార్టీ సానుభూతిపరులకు మాత్రమే లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, మండల కన్వీనర్ కొణిదెన మోహన్‌నాయుడు, నాయకులు కొణిదెన విజయభాస్కర్ నాయుడు, మంచు వెంకటేశ్వర్లు నాయుడు, సర్పంచ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలి

తోటపల్లిగూడూరు: రాష్ట్రంలోని పేదలకు మంచి జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోట్లపూడి సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు, సర్పంచ్ చిల్లకూరు ప్రసూన, ఎంపీడీఓ ప్రత్యూష, ఈఓపీఆర్డీ నారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి..

పొదలకూరు: ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని జేసీఎస్ మండల కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని విరువూరు సచివాలయంలో బుధవారం జరిగిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ సుబ్బరాయుడు, వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లి రాజగోపాల్‌రెడ్డి, సర్పంచ్ జగన్‌మోహన్, నాయకులు దశకంఠాద్రి శర్మ, జి.శ్రీనివాసరావు, చిర్రా రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిండుకుండలా చెరువులు



పొదలకూరు చెరువు



వరినాట్లు

- వర్షాలతో జలకళ
- వరుసగా ఐదో ఏడాది వరినాట్లు

పొదలకూరు: వరుసగా ఐదో ఏడాది రబీలో రైతులు నాట్లు నాటడంలో బిజీబిజీగా ఉన్నారు. ఈ సంవత్సరం వర్షాలు కురకవపోవచ్చని, మాగాణి పొలాలు బీడు వారుతాయని రైతులు భావించారు. అయితే మిచాంగ్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిశాయి. దీంతో మండలంలోని చెరువులు నిండాయి. ప్రస్తుతం దాదాపుగా అన్ని నిండుకుండను తలపిస్తున్నాయి. మండలంలో 52 చెరువులు ఉండగా అన్నింట్లో వర్షపు నీరు వచ్చి చేరింది. సాధారణంగా కండలేరు ఎడమగట్టు కాలువ, ఒకటో బ్రాంచ్ కాలువ, దక్షిణ ఉప కాలువలు, కనుపూరు కాలువల ద్వారా చెరువులను నింపుకోవడంతోపాటు, డైరెక్ట్ ఆయకట్టు ద్వారా రబీలో వరిసాగు చేసే వారు. అయితే వరుసగా ఐదేళ్లుగా వర్షాలతో చెరువులు నిండుతున్నాయి. ఈ క్రమంలో జలాశయాల కాలువల నుంచి చెరువులకు నీరు అవసరం లేకుండాపోయింది. వరిసాగు చివరిలో ఒకతడి అవసరమైతే కాలువల నీటిని వాడుకునే అవకాశం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

సహకరించుకుంటూ..

వరినాట్లలో రైతులు తలమునకలై ఉన్నారు. నాట్లు వేసేందుకు కూలీలు లభ్యం కాకపోవడంతో ఒకరికొకరు సహకరించుకుంటున్నారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా ఆలస్యంగా నిండిన చెరువుల కింద రైతులు నార్లు పోసుకుని ఉన్నారు. ముందుగా నార్లు పోసుకున్న వారు నాట్లు వేస్తున్నారు.

ఈ రబీలో సంక్రాంతి తర్వాత కూడా నాట్లు పడే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు భావిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులకు ముఠా కూలీలు రాకపోవడంతో వారే నాట్లను వేసుకుంటున్నారు. తెలంగాణ మసూరా ఈపాటికే నాటాల్సి ఉండగా కొందరు కూలీలు లభ్యం కాక ఆలస్యంగా నాటుతున్నారు.

ఎమ్మెల్సీ రఘురాజుకు సంఘీభావం



వైఎస్సార్‌సీపీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

- జగన్ మళ్లీ సీఎం కావాలని తిరుమలకు పాదయాత్ర

మనుబోలు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మరోసారి సీఎం కావాలని కోరుతూ తిరుమలకు పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు మండల వైఎస్సార్‌సీపీ నేతలు సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర బుధవారం రాత్రి మనుబోలుకు చేరుకున్న సందర్భంగా వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు. పంచాయతీరాజ్ అతిథి గృహంలో స్థానిక నాయకులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మరోసారి సీఎం కావాలని కలియుగ దైవం వెంకటేశ్వరుని ఆశీస్సులు కోరుతూ తిరుమలకు పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. విజయనగరం జిల్లా బొడ్డవల గ్రామం నుంచి ప్రారంభించి 820 కిలోమీటర్లు పాదయాత్ర చేసి తిరుమల చేరుకోనున్నట్లు తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, కరీముల్లా, గుంజి రమేష్, చలగల దయాకర్, కోటేశ్వరగౌడ్, సుధాకర్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశు పోషకులకు యానిమల్ హెల్త్‌కార్డులు

- వెటర్నరీ జేడీ మహేశ్వరుడు



పశుదాణాను పంపిణీ చేస్తున్న వెటర్నరీ జేడీ మహేశ్వరుడు

ముత్తుకూరు : ప్రతి పశు పోషకునికి యానిమల్ హెల్త్‌కార్డులు అందజేస్తున్నామని వెటర్నరీ జేడీ డాక్టర్ బి.మహేశ్వరుడు అన్నారు. ముత్తుకూరులోని ఏడీ కార్యాలయంలో రైతులకు బుధవారం ఉచితంగా పశుదాణాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ, తుపాను సహాయక చర్యల్లో భాగంగా ఉచితంగా సంపూర్ణ దాణామృతం అందజేస్తున్నామన్నారు. మండలానికి 24 టన్నులు మంజూరు కాగా, పంచాయతీకి 1,000 కిలోల చొప్పున అందజేస్తున్నామని చెప్పారు. లింగ నిర్ధారిత వీర్యంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దూడలకు టీకాలు వేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గండవరం సుగుణ, స్థానిక ఏడీ డాక్టర్ నిర్మల, పశుసంవర్ధక అధికారి రాజ్యలక్ష్మి, బ్రహ్మదేవి అధికారి సరిత, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.